

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
బుధవారం 30 ఏప్రిల్ 2025 పేజీలు 8

## నిర్వాసితులకు కేటాయించే స్థలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఉదండపూర్ రిజర్వాయర్ నిర్వాసిత కుటుంబాలకు కేటాయించే స్థలాన్ని అన్ని వసతులతో త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఉదండాపూర్ రిజర్వాయర్ కింద వల్లూరు, ఉదండపూర్, తుమ్మల కుంట తండా, రేగడి పట్టి తండా, చిన్నగుట్ట తండా, శామ గడ్డ తండా, ఒంటి గుడిసె తండా, పోలేపల్లి వ్యవసాయ క్షేత్రం లో ఇండ్లు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు, అవార్డు అందుకున్న వారందరికి పునరావాసం కింద మూడు వందల గజాల స్థలం, వారి అవసరాలకు ప్రైమరీ హెల్త్ సెంటర్, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, వెటర్నరీ హాస్పిటల్, కమ్యూనిటీ హాల్స్, పార్కులను, ఓవర్ హెడ్ ట్యాంక్, మిషన్ భగీరథ పైపులు వంటి మౌలిక సదుపాయాలు త్వరితగతిన పూర్తయ్యేలా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ వాటర్ పైపులైన్లు ఇచ్చిన గడువులోగా త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మోహన్ రావు, స్పెషల్ కలెక్టర్ (ఎల్. ఎ.) మధుసూదన్ నాయక్, ఆర్డీవో నవీన్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, సర్వే లాండ్ రికార్డు, పంచాయతీరాజ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల విచారణ పనులను వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్:** ఇందిరమ్మ ఇండ్ల కొరకు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ పనులను వేగవంతం చేసి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇండ్ల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కలను నేరవేరుస్తోందని పేర్కొన్నారు. వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ వేగ వంతంగా చేపట్టి పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవోలు, గ్రామ కార్యదర్శులు పూర్తి బాధ్యతతో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ఎంపిక ప్రక్రియ చేపట్టాలన్నారు. క్షేత్ర స్థాయిలో సర్వే పక్కా సమాచారం సేకరించాలని, అర్హులైన లబ్ధిదారులు లిస్ట్ సిద్ధం చేయాలని అన్నారు. వెరిఫికేషన్ ఫామ్ ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా పక్కా సమాచారం వ్రాయాలని, ఇందిరమ్మ కమిటీలు కేటాయించిన జాబితా కచ్చితంగా క్రాస్ చెక్ చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వేను ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చెయ్యాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ్ రావు, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి పైలెట్ ప్రాజెక్టు పై సమీక్షించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి కొత్త చట్టం అమలు కు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన మద్దూరు మండలంలోని 17 రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 17 నుంచి 28 వరకు నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో రైతుల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పై మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కలెక్టరేట్‌లోని వీసీ హాల్ లో రెవెన్యూ అధికారులతో సమీక్ష జరిపారు. భూ భారతి పోర్టల్ అమలుకు రాష్ట్రంలో కేవలం నాలుగు మండలాలను ప్రభుత్వం ఎంపిక చేయగా అందులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో మద్దూరు మండలం కూడా ఉండటంతో ఈ నెల 17 న ఆ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సు ను రెవెన్యూ , హౌసింగ్, పౌర సంబంధాల,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించిన విషయాన్ని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు గుర్తు చేశారు. పైలెట్ ప్రాజెక్టు అయిన మద్దూరు మండలంలోని 17 గ్రామాల నుంచి భూ సమస్యల పై మొత్తం ఎన్ని దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అయితే మొత్తం 1341 భూ సమస్యల దరఖాస్తులు వచ్చాయని మద్దూరు తహాసిల్దార్ మహేష్ గౌడ్ కలెక్టర్ కు తెలిపారు. వచ్చిన దరఖాస్తులలో ఎక్కువగా డేటా కరెక్షన్, విరాసత్, అసైన్ భూముల సమస్యలు ఉన్నాయని, అన్ని దరఖాస్తులు సదస్సులలో రైతులు నేరుగా ఇచ్చారని, ఇప్పుడు ఆయా దరఖాస్తులను ఆన్ లైన్ ఎంట్రీ చేసి, పేపర్ వర్క్ పూర్తి చేయనున్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఆయా సమస్యలను మేమొదటివారంలోపు కొత్త చట్టం ద్వారా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యల తీవ్రతను బట్టి ఏ అధికారి స్థాయిలో పరిష్కారానికి అవకాశం ఉంటుందనే అంశంపై జిల్లా రెవెన్యూ

మిగతా 2లో






## ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట యజ్ఞంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో నూతన ఆలయం నిర్మించి నేడు శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ చేయనున్నారు. మంగళవారం ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన యజ్ఞంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామచంద్రయ్య, ఏఎంసీ చైర్మన్ హరలింగం,మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, ఏఎంసి డైరెక్టర్ శంకర్ నాయక్, నాయకులు దేపల్లి వెంకటేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షులు నీలకంఠ, నవాజ్ రెడ్డి కొల్లూరు ఖాజా,శంకర్ నాయక్, కొల్లి నరసింహులు, నరేష్, ప్రభాకర్, ఆశన్న, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో వెలుగులోకి వచ్చిన అక్రమాలు

### - క్షేత్రస్థాయిలో పనులపై సామాజిక తనిఖీ

### ప్రజావేదికలు రాత్రి వరకు సాగిన చర్చ




**లింగాల, మేజర్ న్యూస్:** గ్రామీణ ఉపాధి హామీ పథకంపై 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగింది. అదనపు డిఆర్డిఓ రాజేశ్వరి, క్లస్టర్ ఎఆర్డి శ్రీనివాసులు ,ఎస్ఆర్పి నాగరాజు, ఎంపీడీవోలు చంద్రశేఖర్, ఆంజనేయులు ఏపీ ఓ ఇమామ్ అలీ తదితరులు పాల్గొన్నారు. ఏప్రిల్ 2024 నుంచి ఫిబ్రవరి 2025 వరకు మండలంలో 23 గ్రామపంచాయతీ పరిధిలో సాగిన పనులు సంబంధించి 2 కోట్ల 47 లక్షల ఖర్చు చేయడం జరిగింది. గ్రామాలలో జరిగిన పనుల గురించి తనిఖీ బృందాలు అధికారులు తాము క్షేత్రస్థాయిలో జరిపిన విచారణ నివేదికను సభ దృష్టికి తీసుకొని వచ్చారు. ప్రతి గ్రామంలోనూ నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమార్కులు అవినీతి అక్రమాలకు కుమ్మక్కై ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తూ పలు అక్రమాలు పాల్పడినట్లు వెల్లడైంది. సమావేశంలో ప్రతి గ్రామం వివరాలను ఉన్నతాధికారులు కులకుంశంగా పనుల వివరాలను విచారణ తనిఖీ బృందం అధికారులతో ఆరా తీయడంతో మొత్తం గ్రామపంచాయతీలపై చర్చ రాత్రి వరకు సాగింది. ప్రజావేదిక లో అన్ని గ్రామాల పనులపై చర్చ జరిగిన తర్వాతనే పూర్తి వివరాలు వెల్లడిస్తానని అధికారులు తెలిపారు.

## అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి : సిఐటియు జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్



**లింగాల, మేజర్ న్యూస్:** అంగన్వాడి ఉద్యోగులను ఉద్యోగ భద్రత కల్పిస్తూ పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసును సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు మంగళవారం లింగాల సెక్టార్ సూపర్వైజర్ గిరిజ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోర్ట్ లను రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మే 20 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అంగన్వాడి టీచర్లు, ఆయాలను కోరారు. కేంద్ర ప్రభుత్వం అంగన్వాడిని నిర్వీర్యం చేయడం కోసం ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పాలని కుట్రలు చేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల న్యాయ పరమైన డిమాండ్లను వెంటనే పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకురాలు మంజుల, శాంతమ్మ అంగన్వాడీ టీచర్లు ఆయాలు తదితరులు ఉన్నారు.

## భవిత కేంద్రాలను బలోపేతం చేయాలి : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** రానున్న రోజులలో జిల్లా విద్యాశాఖ ,సెర్ఫ్, వయోజన విద్యా శాఖలు సమన్వయం చేసుకొని 100% అక్షరాస్యతను సాధించడానికి అక్షరాస్తైన వారందరూ కూడా ఓపెన్ స్కూల్ సిస్టం ద్వారా పదవ తరగతి , ఇంటర్మీడియట్ లో జాయిన్ అయ్యేటట్లుగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ లో కన్వర్జేన్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కొరకు నిర్వహిస్తున్న భవితా కేంద్రాలను బలోపేతం చేయాలని సూచించారు. మహిళా సమైక్య చెందిన మహిళలు ఆయా గ్రామ పంచాయతీలలో లేదా మండల కేంద్రాలలో ఉన్నటువంటి నిరక్షరాస్యులను గుర్తించి అదేవిధంగా వాలంటీర్సును కూడా గుర్తించి 100% అక్షరాస్యత కొరకు వారిని మ్యాచింగ్ బ్యాచింగ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం అంతా కూడా మే 15 వ తేదీ లోగా పూర్తి చేయాలని సూచించారు అదేవిధంగా అలాంటిర్లుగా ఎంపిక కాబడిన వారికి మే 31 వతేదీ వరకు శిక్షణ నిర్వహించవలెనని ఆదేశించారు. మహిళా సమాఖ్య సభ్యులు ఆయా ఆవాస ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను గుర్తించి వారిని సమీపంలో గల భవితా కేంద్రాలలో చేర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, డి ఆర్ డి ఓ నరసింహులు,మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం వైద్య ఆరోగ్యశాఖ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేడు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జూపల్లి కృష్ణారావు రాక

### - ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి - పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయనున్న మంత్రులు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఏప్రిల్, 30న రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తి జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం మంత్రి వనపర్తి జిల్లాలో పాల్గొననున్న కార్యక్రమం ప్రదేశాలను, హెలిపాడ్ ను కలెక్టర్ సందర్శించారు. అనంతరం కలెక్టర్ తన ఛాంబర్ లో అధికారులతో మాట్లాడి దిశానిర్దేశం చేశారు. మంత్రి పర్యటన సందర్భంగా వనపర్తి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నూతనంగా నిర్మించిన పి.జి విద్యార్థుల వసతి భవనం, అధ్యాపకుల భవనం ప్రారంభోత్సవం చేయనున్నారు. మండల అభివృద్ధి కార్యాలయ సముదాయంలో ఏర్పాటు చేసిన మోడల్ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభోత్సవం చేస్తారు. అక్కడే రేవల్లి, ఏదుల, శ్రీరంగాపూర్ తహసిల్దార్ కార్యాలయ భవనములకు శంఖుస్థాపన చేయనున్నారు. కె.డి.ఆర్ పాలిటెక్నిక్ కళాశాల వెనక భాగంలో ఆధునీకరించిన బి.సి. బాలుర కళాశాఖ వసతి గృహం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చెరువు సుందరీకరణ ప్రారంభోత్సవం చేస్తారు. అనంతరం కల్యాణసాయి గార్డెన్ ఫంక్షన్ హాల్లో రైతులకు భూ భారతి చట్టం పై అవగాహన ఆదస్సు, మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇట్టి కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులు బాధ్యతలు తీసుకోవాలని బాధ్యతలు అప్పగించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, రోడ్లు భవనాలు కార్యనిర్వాహక ఇంజనీర్ దేశ్య నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి, జిల్లా బి.సి. సంక్షేమ శాఖ అధికారి ఇందిరా, పి.డి. హౌసింగ్ పర్వతాలు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మృతిచెందిన విద్యార్థుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### - మృతి చెందిన విద్యార్థుల భౌతిక కాయాలను సందర్శించిన మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల,హనుమంతు నాయుడు





**గద్వాల మేజర్ న్యూస్:** బొలెరో వాహనం ఢీకొని ఇద్దరు నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు దుర్మరణం చెందడం చాలా బాధాకరమని బాసు శ్యామల అన్నారు. సాయంత్రం గద్వాల పట్టణంలోని న్యూ హౌసింగ్ బోర్డ్ రోడ్డు సమీపంలో నిల్చున్న విద్యార్థులపై ఎర్రవల్లి నుండి వస్తున్న బొలెరో వాహనం ఢీకొనడంతో ఇద్దరు విద్యార్థులు మృతి చెంది,మరి కొందరి విద్యార్థులకు గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకొని వెంటనే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి,మృతి చెందిన నర్సింగ్ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న మక్తల్ కు చెందిన మహేశ్వరీ(20), వనపర్తికి చెందిన మనీషాశ్రీ (21) భౌతిక కాయాలను సందర్శించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. అనంతరం ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను ఇతర నర్సింగ్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే, గాయాలతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి,వారికి మెరుగైన వైద్య అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.

## మంత్రి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్, ఎమ్మెల్యే



**చిన్నచింతకుంట, మేజర్న్యూస్:** భూభారతి చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండలంలోని అమ్మా పూర్ గ్రామ శివారు లోని శ్రీ కురుమూర్తి దేవస్థానం వద్ద బుధవారం నిర్వహించే భూ భారతి అర్. ఓ .అర్ చట్టంపై అవగాహన సదస్సుకు రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నందున శ్రీ కురుమూర్తి దేవస్థానం వద్ద భూ భారతి అవగాహన సదస్సు నిర్వహణ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,దేవరకద్ర నియోజకవర్గం శాసన సభ్యులు జి.మధు సూధన్ రెడ్డి తో కలిసి పర్యవేక్షించారు. కురుమూర్తి దేవస్థానం వద్ద నిర్వహించే భూభారతి అవగాహన సదస్సుకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. .భూ భారతి అవగాహన సదస్సుకు స్టేజి సెట్టింగ్ ,సౌండ్ సిస్టం,పారిశుధ్యం ఏర్పాట్లపై కలెక్టర్ అధికారులతో చర్చించి సూచనలు చేశారు.హెలిపాడ్ ను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,అర్.డి. ఓ నవీన్,డి.అర్.డి. ఓ నర్సింహులు,డి.పి. ఓ పార్థ సారథి,అర్%డ%బి ఈ ఈ దేశ్యా నాయక్, డి.పి.అర్. ఓ శ్రీనివాస్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ ఇస్రా నాయక్, తహసిల్దారు కె ఎల్లన్న ,ఎంపీడీవో సుధాకర్ రెడ్డి ,దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ భారతి పైలెట్ ప్రాజెక్టు పై సమీక్షించిన కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్‌తో కలిసి కలెక్టర్ చర్చించారు. మొత్తం సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి తహసిల్దార్ కు సహకారంగా మరో ముగ్గురు కోస్గి, కొత్తపల్లి, సర్వే ల్యాండ్ ఏడీ తో కూడిన మూడు బృందాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పైలెట్ మండలంలో చూపిన భూ సమస్యల పరిష్కారాలే జూన్2 తర్వాత నిర్వహించే రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలకు కూడా వర్తిస్తాయని, అందుకే ఒకటికి రెండుసార్లు సరి చూసుకుని జాగ్రత్త గా పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో ఆర్డీవో రామచందర్ నాయక్, భూభారతి ప్రత్యేక అధికారి యాదగిరి, సర్వే ల్యాండ్ ఏడి గిరిధర్, మద్దూర్, కొత్తపల్లి, కోస్గి తహాసిల్దారులు మహేష్ గౌడ్, జయ రాములు, బక్క శ్రీనివాస్, డీటీ వాసుదేవరావు, కలెక్టరేట్ లోని సెక్షన్ అధికారిని పాల్గొన్నారు.

## బాలికలకు ఉచిత కరాటే శిక్షణ : మాస్టర్ స్వాతి రవి



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ లో మే 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు బాలికలకు ఉచిత కరాటే శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కరాటే మాస్టర్ స్వాతి రవి తెలిపారు. ఉదయము:-06:00 గంటల నుంచి 07:00 గంటల వరకు ఉచిత కరాటే శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అమ్మాయిలు 08 సంవత్సరాల బాలికల నుంచి నుంచి 45 సంవత్సరాల వయసు కలిగిన మహిళలకు కరాటే శిక్షణ ఇవ్వబడును అమ్మాయిలు కరాటే శిక్షణ పొంది ఆత్మ రక్షణ పొందాలని ఆమె సూచించారు. నేడు అమ్మాయిలపై ఏదోచోట దాడులు ,అత్యాచారాలు, వేధింపులు, హత్యలు, జరుగుతున్నాయి వీటిని ఎదుర్కోవాలంటే ప్రతి ఒక్క విద్యార్థినిలు, యువతులు మహిళలు కరాటే శిక్షణ నేర్చుకోవాలని సూచించారు. అమ్మాయిలు తనకు తాను రక్షించుకోవడానికి సెల్ఫ్ డిఫెన్స్, పంచ్ పవన్, కిక్స్, బ్లాక్స్, ఫిట్నెస్, వాటిపై అమ్మాయిలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఈ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతరవివరాల కోసం 9703047933, 9966979309 ఈ ఫోన్ నెంబర్లకు సంప్రదించాలనికొరారు.

## ప్రధానోపాధ్యాయుడు విశ్వేశ్వర్‌ను అభినందించిన డీఈవో ప్రవీణ్ కుమార్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** కోరముని విశ్వేశ్వర్ ఎల్ఎఫ్ఎల్‌హెచ్ ఎంపిఎస్‌తాడిపర్తి భూత్పూర్ మండలం, పదవీ విరమణ సందర్భంగా గత 30 సంవత్సరాలలో తాను పనిచేసిన ప్రభుత్వ పాఠశాలలకు ఎమ్మెల్యే యెన్నెము శ్రీనివాస్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహబూబ్నగర్ విద్యా నిధికి తన పదవి విరమణ సందర్భంగా తను పనిచేసిన ప్రాథమిక పాఠశాలల కు ఉన్నత పాఠశాలల విద్యార్థుల అవసరాలకు కొరకు మరియు విద్యానిధి కి విరాళంగా మంగళవారం ఏడు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా తను పనిచేసిన పాఠశాలలో పేరు మీద చెక్కు రూపంలో తన విరాళాలను మహబూబ్నగర్ డిఈఓ ప్రవీణ్ కు అందజేశారు. కోరముని విశ్వంను ఈ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినందుకు డిఈఓ అభినందించారు.ప్రతి ఉపాధ్యాయుడు కూడా పదవి విరమణ సందర్భంలో వారు పనిచేసిన పాఠశాలకు సహాయ సహకారాలు అందిస్తే బాగుంటుందని కోరారు. ఈ కార్యక్రమంలో ఎ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్ ,సి ఎంఓ బాలు యాదవ్, కోరముని శ్రీనివాసులు, ఆర్‌వీఎం బాలరాజు పాల్గొన్నారు. విరాళాలు సమర్పించిన ప్రభుత్వ పాఠశాలలు: మొదటిసారి అపాయింట్మెంట్ అయినా 1.పీఎస్ ఖానాపూర్, బాలానగర్ కు -5000/, 2. పిఎస్ కుచ్చర్కల్, రాజాపూర్ కు 5,000/, 3. పిఎస్ రాందాస్ తండా, భూత్పూర్ కు 5,000/, 4. %జూ% తాటిపర్తి భూత్పూర్ కు 20,000/, 5. పిఎస్ హజిలాపూర్, దేవరకద్ర కు 5,000/, 6. %గ్జూష్ణం% తాటిపర్తి , భూత్పూర్-10,000/, 7.మహబూబ్న గర్ విద్య నిధికి 5,000. మొత్తం 7 చెక్కుల రూపంలో అందజేశారు.

## పైరవీలకు తావు లేకుండా అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** పైరవీలకు తావు లేకుండా అర్హులైన లబ్ధిదారులందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మంగళవారం అచ్చంపేట పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గానికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా చేపట్టి అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు కట్టి ఇవ్వాలని అన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యం దాంట్లో భాగంగానే ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో అర్హులైన లబ్బిదారులను ఎంపిక చేయడం జరిగిందని త్వరలోనే ఇండ్ల నిర్మాణం చేపడుతున్నారని,అచ్చంపేట నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. అచ్చంపేట నియోజకవర్గనికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్రమంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపి డాక్టర్ మల్లురవికి అచ్చంపేట నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి వ్యక్తికి సొంతింటి కల నెరవేర్చడానికి ఈ యొక్క ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని,ఇప్పటికే అర్హులైన లబ్ధిదారులను గుర్తించామని మరికొన్ని చోట్ల గృహ నిర్మాణం కూడా జరుగుతుందని,రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎంపికలో ఎటువంటి అవినీతి అక్రమాలకు పైరవీలకు తావు లేకుండా ఎంపిక చేయడం నిర్మించడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ కూడా ఈ యొక్క ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకుని సొంతింటి కలను నెరవేర్చుకోవాలని పిలుపునిచ్చారు.

## సమాచార హక్కు చట్టం, గ్రామ సభ నిర్మాణ సామర్థ్యం పై ప్రజలకు విస్తృతంగాఅవగాహన కల్పించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ దేవ సహాయం .



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్ :** జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్ ఐ సి హాల్ లో మంగళవారం సమాచార హక్కు చట్టం, గ్రామ సభ నిర్మాణ సామర్థ్యం పై పంచాయతీ కార్యదర్శులకు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చెందించడంలో పంచాయతీ కార్యదర్శులు ముఖ్య పాత్ర పోషిస్తారని కావున పంచాయతీ కార్యదర్శులు అందరూ సమాచార హక్కు చట్టం పై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉందని, తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా లోని ప్రతి మండలం నుంచి ఇద్దరు చొప్పున పంచాయతీ కార్యదర్శులకు సమాచార హక్కు చట్టంపై, గ్రామ సభ నిర్వహణ సామర్థ్యం పై శిక్షణా తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని సద్వినియోగపరుచుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామ అభివృద్ధి గ్రామసభ పై ఆధారపడి ఉంటుందని గ్రామసభ నిర్మాణం, నిర్వహణపై పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామంలోని ప్రజలందరినీ గ్రామసభలో భాగస్వాములు చేయాలని సూచించారు. సమాచార హక్కు చట్టం,గ్రామసభల నిర్మాణ సామర్థ్యం పై సంవత్సరం పొడుగునా అధికారులకు ప్రజాప్రతినిధులకు మహిళా సంఘాలకు సంబంధిత శాఖల అధికారులకు శిక్షణ నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పంచాయతీ జిల్లా అధికారి పంచాయతీరాజ్ జిల్లా అధికారి రామ్మోహన్ రావు, రీజినల్ ట్రైనింగ్ మేనేజర్ ఎస్. హనుమంతు, రిసోర్స్ పర్సన్స్ కృష్ణ కోటేశ్వరరావు నర్సిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల వేతనాలను విడుదల చేయాలని అదనపు కలెక్టర్‌కు వినతి

### - రెండు నెలలు గా వేతనాలు అందడం లేదని ఆవేదన...



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మున్సిపల్ కార్మికుల వేతనాలను వెంటనే విడుదల చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ కి వినతి పత్రం అందజేసిన యూనియన్ నేతలు రెండు నెలలు కావస్తున్న మున్సిపల్ కార్మికులకు వేతనాలు అందడం లేదని అదేవిధంగా, స్వచ్ఛ ఆటో ,పార్కు కార్మికులకు 4 నెలలుగా వేతనాలు అందడం లేదని జిల్లా అదనపు కలెక్టర్ కి మంగళవారం రోజు వినతిపత్రం అందజేశారు .ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు బలరాం మాట్లాడుతూ రెండు నుండి నాలుగు నెలలుగా మున్సిపల్ కార్మికులకు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు ఇచ్చే అరకొర వేతనం కూడా సమయానికి ఇవ్వకపోవడం కారణంగా కార్మికులు అప్పుల పాలవుతున్న దుస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వాటర్ సప్లై ఎలక్ట్రిసిటీ లో ఐటిఐ చేసిన ఏడు మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు జీవో నెంబర్ 14 ప్రకారం వేతనాలు ఇవ్వడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. మరణించిన కార్మికుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్న నిబంధనలను మున్సిపల్ అధికారులు పాటించడం లేదని తెలియజేశారు ప్రతి నెల 5వ తేదీ లోపల వేతనాలు ఇవ్వాలని ఆదేశాలు ఉన్నప్పటికి అవి అమలు కావటం లేదన్నారు. ఈ కుబేర ద్వారా కాకుండా మున్సిపల్ నుండే నేరుగా కార్మికుల అకౌంట్ లోకి వేతనాలు చెల్లించాలని కోరారు .అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వేతనాలను త్వరలోనే చెల్లిస్తామని మిగిలిన విషయాలు చర్చించి వాటి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) జిల్లా కోశాధికారి సాయిలు .నాయకులు అశోక్ ,పాండు నాగరాజు దయానంద్ తదితరులు ఉన్నారు.

## తడిచిన ధాన్యాన్ని కొనాలి-గన్ని బ్యాగ్స్ కొరత తీర్చాలి..!!

### - జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన భారతీయ కిసాన్ సంఘం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ద్వార జిల్లాలో వరి కొనుగోలు కేంద్రం సెంటర్లో గన్ని బ్యాగ్స్ లేని కారణంగా రైతులు తమ వరి ధాన్యం పంట పొలాల దగ్గర వర్షం కి తడిసినవి తడిసినటువంటి ధాన్యమును ఎలాంటి నిబంధనలు లేకుండా ప్రభుత్వం ద్వారా తడిసినటువంటి ప్రతి గింజను ఎలాంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేయాలని అలాగే కొనుగోలు కేంద్రంల దగ్గర గన్ని బ్యాగ్స్ కొరతలేకుండా చూడవలసిందిగా భారతీయ కిసాన్ సంఘం రైతంగపరంగా డిమాండ్ చేస్తుంది అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తడిసినటువంటి ప్రతి రైతు వరి ధాన్యము ప్రభుత్వం తీసుకుంటుందని ఎలాంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేస్తామని తెలపడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా అధ్యక్షులు కావలి వెంకటేష్, జిల్లా కార్యదర్శి అనంత రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కాలేశ్వరం మూర్తి, జిల్లా సహాయ కార్యదర్శులు ప్రభు మిస్కీన్, మహిపాల్ రెడ్డి , జిల్లా కార్యవర్గ సభ్యులు ఆశప్ప, కురుమయ్య, పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప, మక్తల్ మండల అధ్యక్షులు కర్నే శ్రీను, పట్టణ కార్యదర్శి అంజయ్య యాదవ్, ఉపాధ్యక్షులు నరసింహులు, నరసింహ, కార్యవర్గ సభ్యులు అన్నసారం బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేమున్నామని...చేయందించిన క్లాస్ మేట్స్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** బడిలో చదువుతో కొనసాగిన బంధం జీవితాంతం కొనసాగించడం కొందరికే సాధ్యం.నిజంగా అలాంటి బాల్యంలో పదవతరగతి వరకు కలిసి మెలిసి చదివిన ఆ విద్యార్థి లేకున్నా వారి కుటుంబం ఇబ్బంది కలగకూడదని ఆ మిత్రులు చేయిచేయి కలిపి ఆమె లేని లోటు పూడ్చారు. వివరాల్లోకి వెళితే 2007-2008 సంవత్సరానికి సంబంధించిన పదవతరగతి బ్యాచ్ విఠలాపూర్ ఉన్నత పాఠశాలలో చదువు ముగించారు.ఈ మధ్యనే వీరందరు దాదాపు 17 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉల్లిగుండం గ్రామానికి చెందిన మాల కిష్టప్ప, హన్మమ్మ దంపతుల ఏకైక కుమార్తె మొగులమ్మ ఇటీవల అకాల మరణం చెందిందని తెలుసుకొన్నారు. నిరుపేద కుటుంబైన మొగులమ్మ తల్లిదండ్రులకు ఏ ఇబ్బంది కలగకూడదని,ఆమె లేని లోటును కనిపించకుండా తమవంతుగా,ఏదైనా సహాయం చేస్తే బాగుంటుందని ,నిర్ణయించుకున్నారు.అనుకున్నదే తడవుగా ఆ నిర్ణయానికి కట్టుబడి తలా కొంత ఆర్థిక సాయం చేయడానికి ముందుకొచ్చారు.అలా వారందరు ఉల్లి గుండం గ్రామానికి వెళ్ళి మొగులమ్మ తల్లిదండ్రులను కలిసి యోగక్షేమాలు తెలుసుకుని వారందరు కలిసి భోజనం చేశారు.అలాగే వారికి దాదాపు గా మూడు నెలలకు సరిపడు నిత్యావసర సరుకులు అందించడమే కాకుండా, దాదాపుగా 35,000 వేల రూపాయలను ఆర్థిక సాయం అందించడం జరిగింది.ఇప్పుడే కాకుండా వారికి మున్ముందు ఎలాంటి ఇబ్బంది కలిగినా తమ పిల్లలం మేమున్నది మరిచి పోకండని వారికి భరోసానిచ్చారు. అంతే కాదు నేటి సమాజంలో తోటి వారే సహాయం చేయడం మరిచి పోతున్న సందర్భంలో,మేమున్నామని ముందుకు వచ్చిన ఈ పూర్వ విద్యార్థులను గ్రామస్థులు అభినందించారు.కార్యక్రమంలో %్ాస ఎవీ% మోహన్ రెడ్డి,భరత్ కుమార్, నారాయణ, నర్సింహచారి, దేవేందర్, రాధిక, సంధ్యారాణి, అనురాధ, మల్లేశ్వరి,రాజు,మోహన్ రెడ్డి,వెంకట్,భీం తదితరులు పాల్గొన్నారు.

## మే 3న ఉచిత సంతాన సాఫల్య శిభిరం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** ఇందిరా ఐ. వి. ఎఫ్. హాస్పిటల్ లిమిటెడ్ హైదరాబాద్ మరియు గీత మల్టిస్పెషాలిటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో 3వ తేది శనివారం ఉదయం 10గంటలనుండి పిల్లలు లేని దంపతులకొరకు ఉచిత సంతాన సాఫల్య శిభిరం గీత మల్టి స్పెషాలిటి హాస్పిటల్ లో నిర్వహిస్తున్నట్లు ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు గీతవిశ్వనాథ్ తెలిపారు, తమ హాస్పిటల్ లో ఈశిభిరానికి సంబందించిన కరపత్రం ఆవిష్కరించారు ఈసందర్బంగా ఆమె మాట్లాడుతు ఇందిరా ఐ. వి. ఎఫ్ హాస్పిటల్ వైద్యనిపుణులచే సంతాన లేని దంపతులకు సంతానం కొరకు ప్రత్యేక చికిత్సలు అందిస్తారని ఈశిబిరం లో పాల్గొనే దంపతులు ఆధార్ కార్డ్ తమావెంట తెచ్చుకోవాలని కోరారు ఈకార్యా క్రమంలో డాక్టర్స్ ఫహినా తబసుమ్ సుశీల, ఘౌసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బృహద్వాశిష్ట శివరామ దీక్షిత అచల పరిపూర్ణ బోధ



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని గట్రెడ్డిపల్లి గ్రామంలో గురుసాంప్రదాయ సిద్ధాంతమునను సరించి సద్గురువులచే శ్రీమతి సరోజ శ్రీ నారాయణరెడ్డి నివాసంలో జరిగిన గురు పూజా మహోత్సవ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన గురుభక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సర్వాధ్యక్షులు నర్సీహ్మాయార్యులు మాట్లాడుతూ ఈ యొక్క గురుబోధ తీసుకున్న వారికి మరోజన్మ ఉండదని,జీవితాంతం సన్మార్గంలో నడవాలని ఆయన సూచించారు. అలాగే నేటి సమాజంలో యువకులు తప్పుదోవ పట్టకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ దైవచింతన అలవాటు చేసుకోవాలని కోరారు.అలాగే వచ్చిన ప్రతి ఒక్కరికీ శాలువాతో సత్కరించి,అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఇట్టి కార్యక్రమలో అధ్యక్షులు బస్వరాజుయార్యులు మరియు బంగారు వీరన్నయార్యులు, పరమానందం, పుల్లప్ప, రాంచందర్, జనార్ధన్, సాయిలు, ఆంజనేయులు, వెంకటప్ప,గ్రామ ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూములు కాపాడాలని వినతి



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి మండలం రఘుపతిపేట గ్రామపంచాయతీలోని రామగిరి లో గల దేవాలయ భూములను కాపాడాలని కోరుతూ మంగళవారం గ్రామ ప్రజలు, బీజేపీ నాయకులు రాష్ట్ర దేవాదాయ శాఖ కార్యాలయంలో అడిషనల్ కమిషనర్ కృష్ణవేణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రామగిరిలో 540 ఎకరాల దేవాలయ భూములు ఉన్నాయని వాటిలో 100 ఎకరాలకు పైగా ఉన్న గుట్టలను కొంతమంది ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తూ గుట్టలను స్వాహా చేస్తున్నారని పేర్కొన్నారు, అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోని గుట్టలలో మట్టి తవ్వకాలు నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి ని నాయకులు కోరారు. వినతి ఇచ్చిన వారిలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గప్రసాద్, మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్యాంసుందర్, నాయకులు బోడ నరసింహ, గ్రామస్తులు మల్లిఖర్జున్ రెడ్డి, వినయ్ రెడ్డి, రమేష్ , సైదులు తదితరులు ఉన్నారు.

## సర్టిఫికెట్ కోర్సులో భాగంగా అక్వేరియం చేపల పెంపకంలో శిక్షణ



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మార్చి 15 తేదీ నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు నెల రోజులపాటు నిర్వహించిన సర్టిఫికెట్ కోర్సులో భాగంగా మంగళవారం సర్టిఫికెట్స్ ను విద్యార్థినులకు వైస్ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా ప్రధానం చేశారు.సర్టిఫికెట్ కోర్సు "మంచినీటి అక్వేరియం చేపల ఎంపిక మరియు వాటి నిర్వహణ"లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. పద్మ అనురాధ పాల్గొని మాట్లాడుతూ ,అక్వేరియం చేపలలో గుడ్లు పెట్టే చేపలు, పిల్లల్ని కనే చేపలు అలాగే సముద్రంలో పెరిగే చేపలు మంచినీటిలో పెరిగే చేపలను వేరువేరుగా చేసి అక్వేరియంలో పెరిగే చేప రకాలు వాటి నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలను పాటించడం వలన మనసు, శరీరం రిలాక్స్ అవుతాయని బిపి, హార్ట్ రేట్లు నియంత్రణలో ఉంటాయని అన్నారు.అల్జీమర్స్ దరిచేరదని ఆ వ్యాధి ఉన్నవారికి సైతం ఉపశమనం లభిస్తుందని పేర్కొంటూ అక్వేరియం వద్ద గడిపే పిల్లలు ఎంతో నేర్చుకుంటారన్నారు.చేపలకు పుడ్డు వేయడం, నీళ్ల మార్చడం వంటి వాటితో క్రమశిక్షణ అలబడుతుంది .మానసికంగా పరిణత సాధిస్తారని పేర్కొన్నారు.వైస్ ప్రిన్సిపల్ అమీనా ముంతాజ్ జహాన్ వృక్షశాస్త్ర విభాగధిపతి మాట్లాడుతూ ,అక్వేరియం అనేది ఒకప్పుడు ధనికుల ఫ్యామిలీలో మాత్రమే పెంచుకునేవారు ప్రస్తుత పరిస్థితుల్లో సాధారణ ప్రజలు కూడా ఇంట్లో అక్వేరియంను అతి తక్కువ ఖర్చులోనే ఏర్పాటు చేసుకోగలుగుతున్నారు .దీని కారణంగా అక్వేరియంలో చేపల పెంపకం వల్ల ఉపాధి అవకాశాలు విస్తృతమైనవి అంటూ పేర్కొన్నారు. జంతు శాస్త్ర విభాగధిపతి డాక్టర్. ఎం. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ,అక్వేరియంలో పెంచే చేపల్లో గోల్డ్ ఫిష్ తో పాటు ఒరండా, షుబుకిన్ గోల్డ్, బెట్టాస్, ఏంజెల్ ఫిష్, గౌరమి, కోయి కార్ప్స్, టైగర్ షార్క్, గప్పీస్,ప్యారెట్, టైగర్ ఆస్కార్స్, జీబ్రా ఫిష్ ఇలా పలు రకాల చేపలను జంతు శాస్త్ర ప్రయోగశాలలో ఏర్పాటుచేసిన అక్వేరియంలో పెంచుతున్నాము అంటూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. సి. హెచ్. శివప్రసాద్, ఎం. వెంకటరమణమూర్తి, నసీంభాను, శ్రీలత, ఆదీబతాజ్, మల్లేష్, పవన్ పాల్గొన్నారు.

## ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజం : డి.పి.ఆర్.ఓ. రషీద్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజమని జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి రషీద్ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని బీసీ బాలుర కళాశాల వసతి గృహ వార్డెన్ మొహమ్మద్ మాసూద్ పదవి విరమణ కార్యక్రమం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో మంగళవారం వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, వసతి గృహాల సిబ్బంది, మసూద్ కుటుంబసభ్యుల మధ్య ఎంతో ఆర్భాటంగా జరిగింది. ఈ కార్యక్రమానికిహాజరైన డిపిఆర్ఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగంలో చేరినరోజు పదవి విరమణ తేది కూడా నిర్ణయించబ డుతుందని చెప్పారు. పదవి విరమణ అనేది కేవలం ఉద్యోగానికే కానీ, వయసుకు కాదన్నారు. మసూద్ శేష జీవితం ఆయురారోగ్యాలతో ఎంతో సంతోషంగా గడపాలని డిపిఆర్ఓ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన బి.సి. సంక్షేమ అభివృద్ధి అధికారి అబ్దుల్ ఖలీల్ మాట్లాడుతూ.. మసూద్ అందించిన సేవలను గుర్తు చేశారు. ప్రతీ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని, కానీ ఉద్యోగ పరంగా మనం ప్రజలకు చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండి పోతాయని తెలిపారు. పదవి విరమణ అనంతరం కుటుంబానికి కూడా సమయం ఇవ్వాలని సూచించారు. ఉద్యోగరీత్యా తనకు మసూద్ తో ఉన్న అనుభవాలను, అనుభూతులను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అధికారి ఉమాపతి, సి. పి. ఓ.యోగానంద్, రిటైర్డ్ సూపరింటెంట్ అబ్దుల్ నయీమ్, రిటైర్డ్ డి. బి. సి. డి. ఓ. నిర్మల, సుబ్బా రెడ్డి, వసతి గృహాల వార్డెన్లు మంజుల, మాసూమ్, జ్యోతి, రేణుక, కృష్ణ, వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ ఉగ్రవాద చర్యలను నిరసిస్తూ ఆంజనీ సేవా సమితి ఆధ్వర్యంలో నిరసన

### - తను మన్ ధన్ అర్పిద్దాం పాకిస్తాన్ పనిబడదాం - మండికారి బాలాజీ



అచ్చంపేట మేజర్ న్యూస్ : కశ్మీర్ లోని పహల్గాం వద్ద పాకిస్తాన్ ఉగ్రవాదులు ఘాతుకానికి పాల్పడి అమాయకుల ప్రాణాలు బలి కొన్నందుకు నిరసనగా అంజనీమాత సేవాసమితి ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలో సోమవారం రాత్రి కాగడాల ప్రదర్శన నిర్వహించారు. పాకిస్థాన్ తీరును నిరసిస్తూ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తూ నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఓం చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. రోడ్డు నిండా రంగులతో పాకిస్తాన్ జెండాను ఏర్పాటుచేసి అందరూ చుట్టుముట్టి తొక్కుకుంటూ నడిచారు. చివరికి ఆ జెండాలకు మంటలు పెట్టారు. ఈ సందర్భంగా అంజనీమాత సేవాసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు మండికారి బాలాజీ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. పాకిస్తాన్ తో యుద్ధం జరిగితే ప్రభుత్వానికి ,ప్రధానమంత్రి నరేంద్రమోదీకి సంపూర్ణంగా మద్దతుగా నిలబడతామని.. అవసరమైతే జవానులకి రక్తదానం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న అందరూ పాకిస్తాన్ ,ఉగ్రవాదులకు వ్యతిరేకంగా మాట్లాడారు. అమయకులని పొట్టన పెట్టుకున్న తీరును నిరసించారు. ఈ కార్యక్రమంలో అంజనీమాత సేవాసమితి అధ్యక్షులు రాజపుత్ర సునీతబాయి ,గో రక్షా ప్రముఖ్ రంగినేని రవీందర్ , అంజనీమాత సేవాసమితి ప్రధాన కార్యదర్శి శకుంతల కోశాధికారి హేమలత ,ఉపాధ్యక్షులు కృష్ణవేణి , అక్కల వరలక్ష్మి ,ఆవంచ శేఖర్ , ఆనంద్, విశ్వహిందూ పరిషత్ నాయకులు దామోదర్ శెట్టి , వెంకటేశ్వర శర్మ ,మంత్రాల వేణు , బీజేపీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ , బట్టి జగదీష్ గౌడ్ , హిందూ వాహిని ప్రముఖ్ మల్లేష్ ,అంతటి శ్రీనివాసులు ,వెంకటేష్ , మురళి , తెలుగు శేఖర్ , పోల ప్రతాప్ ,శేఖర్ , బీసం ఆంజనేయులు పాల్గొన్నారు.

## పాఠశాలలో పారిశుధ్య కార్మికులను నియమించాలి

### - పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భూపతి సింగ్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** జూన్ ఒకటవ తేదీ నుండే పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను నియమించాలని పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భూపతి సింగ్, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు శ్యామ్ బాబు మంగళవారం పాఠశాల విద్య డైరెక్టర్ శ్రీ ఈ.వీ నరసింహారెడ్డి కి విజ్ఞప్తి చేసారు. హైదరాబాద్ లోని సచివాలయంలో డైరెక్టర్ ను కలిసి పలు అంశాల గురించి ప్రాతినిధ్యం చేశారు. వేసవి సెలవుల్లో నిర్వహించనున్న ఉపాధ్యాయ శిక్షణ కాధ్యక్రమం నుండి వచ్చే మూడు నెలల్లో ఉద్యోగ విరమణ పొందే ఉపాధ్యాయులను మినహాయించాలి. ఎస్ ఎస్ సి పరీక్షల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ పెంపు మరియు స్పాట్ వాల్యుయేషన్ విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఇచ్చే పారితోషికం పెంచుతూ వెంటనే ఉపాధ్యాయుల ఖాతాలలో జమచేయగలరు. జూన్ నెల ఒకటవ తేదీ నుండి పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను నియమించాలి. ఈ ప్రాతినిధ్య కార్యక్రమం మహబూబ్ నగర్ గౌరవ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, పీఆర్టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పాల్గొన్నారు.

## వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### -బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శివరాజ్ పాటిల్



**కృష్ణ మేజర్ న్యూస్ :** మక్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం ఈదురు గాలులతో కూడిన అకాల వర్షానికి రైతులు ఆరబెట్టిన వరి ధాన్యం తడిసి ముద్దవ్వడంతో రైతన్నలకు అపార నష్టం వాటిలిందన్ని, ప్రభుత్వం వెంటనే వరి ధాన్యం కొనుగోలు చేయాలని కృష్ణ మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శివరాజ్ పాటిల్ అన్నారు. మంగళవారం మండలంలోని తంగిడి, కుసుమూర్తి,ఆయా గ్రామాల్లో రైతులు ఆరబెట్టిన కల్లలాను సందర్శించి వరి ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నదాతలు ఆరుకాలం పండించిన పంటలకు వారి ఆశలకు కష్టాలు తోడయ్యాయిని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి అన్నదాత ఆగమైతున్నాడని మండిపడ్డారు. కల్లాల వద్ద ఆరబెట్టిన వరి ధాన్యం అమ్ముకోవడానికి రైతులు నానా తిప్పలు పడుతున్నారని. గన్ని బ్యాగులు,రవాణా, కాంటాలు, సకాలంలో వరి కొనుగోలు చేయకపోవడంతో రోజుల తరబడి రైతులు పడిగాపులు కాస్తున్నారని, దానికి తోడు కురిసిన అకాల వర్షానికి రైతుల కళ్ళముందే వరి ధాన్యం తడిసి పోవడంతో రైతన్నలు కన్నీరు మున్నిరయ్యారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులకు తగినన్ని గన్ని బ్యాగులు ఏర్పాటుచేసి , సకాలంలో లారీలను పంపించి ఎలాంటి తరుగు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఆయా గ్రామాల రైతులు తమ యొక్క ఇబ్బందులు సమస్యలు శివరాజ్ పాటిల్ కు వివరించారు. అనంతరం శివరాజ్ పాటిల్ డీఎంవోతో ఫోన్ లో మాట్లాడి సకాలంలో మండల వ్యాప్తంగా ఉన్న వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి , నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన తెలిపారు.

## జాతీయస్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీల్లో సత్తా చాటాలి



**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** జాతీయస్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీల్లో సత్తా చాటాలని మహబూబ్ నగర్ జిల్లా హ్యాండ్ బాల్ అధ్యక్ష కార్యదర్శులు రజినీకాంత్ మహమ్మద్ జియా ఉద్దీన్ పేర్కొన్నారు. నేటి నుండి మే 4వ తేదీ వరకు కర్ణాటక రాష్ట్రంలోని శ్రీరంగా పట్నంలో జరిగే 39వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ బాలికల ఛాంపియన్ షిప్ పోటీలకు పాల్గొనే తెలంగాణ బాలికల జట్టుకు మహబూబ్ నగర్ జిల్లా నుండి నలుగురు అమ్మాయిలు జి.వర్ష, బి.లాస్య పిరియా, హస్యాప్రియ, పి. సుదీక్ష లు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో క్రీడా నైపుణ్యాలను కనబరిచి జాతీయసత్య స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. మంగళవారం ఫోటో కార్యక్రమము నిర్వహించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారుల ను అభినందించారు. జాతీయ స్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు అర్హత సాధించడం గర్వకారణమన్నారు. ప్రతి క్రీడాకారుడికి క్రీడాస్ఫూర్తి ముఖ్యమని దీంతోనే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని మహబూబ్ నగర్ జిల్లా హ్యాండ్ బాల్ ప్రధాన కార్యదర్శి జియా ఉద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మహబూబ్ నగర్ గ్రామర్ హై స్కూల్ కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ యు. శాంత, మోహిత్ ఉర్రహ్మాన్, మహబూబ్ నగర్ జిల్లా హ్యాండ్ బాల్ నిర్వాహక కార్యదర్శి అహ్మద్, జిల్లా హ్యాండ్ బాల్ శిక్షకుడు జె ప్రదీప్ కుమార్, సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు.

## అకారణంగా దాడి చేసిన వారిపై కేసు నమోదు

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** అకారణంగా దాడి చేసిన వారిపై కేసు నమోదు అయిన సంఘటన మండల పరిధిలోని కిషన్ గూడాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కిషన్ గూడా గ్రామానికి చెందిన కానుగంటి లక్ష్మి,తన భర్త బాలకిష్టయ్య మంగళవారం ఉదయం గొడవ పడగా ఇద్దరి మధ్యలోకి ఇంటి పక్కలో ఉంటున్న అలవేలు ఆమె కుమారుడు రాఘవేందర్ వచ్చి లక్ష్మినీ బూతులు తిడుతూ తలపై రాయితో బలంగా కొట్టగా తలకు బలమైన గాయం అయ్యాయని,మధ్యలో వచ్చిన లక్ష్మీ భర్త బాలకిష్టయ్యను కూడా కొట్టారని లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

# భూభారతి రైతుల భూములకు రక్షణ కవచం

### - భూ సమస్యలపై దరఖాస్తు చేసుకున్న 30రోజుల్లో పరిష్కారం
### - కొల్లూరును మండలం,జడ్చర్ల రెవిన్యూ డివిజన్ చేస్తాం - ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** భూభారతి-2025చట్టంపై అవగాహన సదస్సు మంగళవారం మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో తహసిల్దార్ శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,అదనపు కలెక్టర్ మోహన్ రావులు హాజరైనారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న భూభారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచంల,శ్రీరామరక్షల పనిచేస్తుందని,ఈ చట్టం ద్వారా రాష్ట్రంలోని భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని,గత బిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో అప్పటి ఎమ్మెల్యేలు నిరుపేదల భూములను కబ్జాలు చేసి వేలకోట్లు సంపాదించారని,పేద ప్రజల భూములకు పట్టా పాస్ బుక్ లు ఇవ్వకుండా ఎన్నో రకాలుగా వారిని ఇబ్బందులకు గురి చేశారని, భూ సమస్యల పరిష్కారానికి తహసిల్దార్,ఆర్డీవో,అదనపు కలెక్టర్,కలెక్టర్ కు ఫిర్యాదు చేసుకునే అవకాశం ఉందని,భూ సమస్యపై దరఖాస్తు చేసుకున్నా రైతులకు 30రోజుల్లో పరిష్కారం దొరుకుతుందని,ప్రతి గ్రామానికి పరిపాలన అధికారులను నియమించి సమస్యలకు గ్రామంలోని పరిష్కారం దొరుకుతుందని,రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తూ రైతులకు ప్రజలకు సేవలు అందించడానికి ఈ చట్టం ఉపయోగపడుతుందని, జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని ఏదైనా మండలంలో ప్రతి సోమవారం ప్రజావాణిలో పాల్గొని ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని పరిష్కారమయ్యేటట్టు కృషి చేస్తానని ఆయన అన్నారు. కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ,భూ భారతితో ఇకపై రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు ఉండవని,భూ సమస్యలు ఏమి ఉన్నా తహసీల్దార్ కార్యాలయంలో విన్నవించుకోవాలని,అక్కడ పరిష్కారం కాకుంటే ఆర్డీవోకు, అదనపు కలెక్టర్ కు,కలెక్టర్ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ధరణిలో ఉన్న లోపాలను సవరించి సమగ్ర వివరాలతో భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందని,ఈ చట్టం వల్ల రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్రయ్య,ఎంపీడీవో జయరాం నాయక్,ఎంపీఓ భద్రూనాయక్,మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపాల్ రెడ్డి, వాసు యాదవ్ ,వెంకటేష్ గౌడ్,జహీర్,రమేష్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,మైసమ్మ కమిటీ డైరెక్టర్లు, కోట్లరాజేష్, మహేక్, ఖాజామైనుద్దీన్, నవాజ్ రెడ్డి,రవీందర్ రెడ్డి, ప్రేమ్ చంద్,నీల్యానాయక్,కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షులు నీలకంఠ, రాజశేఖర్, చిర్ప సత్యం,కొల్లి నరసింహులు, దేవని ఆనంద్, ఎరుకల రాము, ఎల్హెచ్పిహెచ్ మండల అధ్యక్షులు సంతోష్ నాయక్, నరేష్, మంగేష్, మచ్చేందర్, తిరుపతయ్య, నరసింహులు, శంకర్ నాయక్, ఏపీవో జ్యోతి, ఏపీఎం జీవరత్నం,రెవిన్యూ సిబ్బంది,మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు, మహిళా సమైక్య సభ్యులు, వైద్య సిబ్బంది ,రైతులు ప్రజలు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ శాఖల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్టం చేస్తాం : ఎమ్మెల్యే జిఎంఆర్



**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** కెసిఆర్ కి బాధ ఎందుకు వచ్చిందో ప్రజలకు చెప్పాలి. జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిసలికులు సాంబయ్య జిల్లాలో బూత్ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీని పటిష్టం చేస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు సమావేశం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్ తో కలిసి మీడియాతో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం తరువాత స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీని విజయం వైపు నడిపించేందుకు గ్రామస్థాయిలో బూత్ కమిటీల నుండి జిల్లా కమిటీ వరకు సమావేశ నిర్వహిస్తూ కమిటీలను పునర్ నిర్మిస్తూ బలోపేతం చేసేందుకు ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మీద ప్రజా ప్రభుత్వంలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు. నియోజకవర్గ స్థాయి మండల స్థాయిలో కూడా సమావేశాలు పెట్టి లోకల్ బాడీ ఎన్నికలకు కార్యకర్తలను సిద్ధం చేస్తామని తెలిపారు. అధికారం కోల్పోయిన టిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం పై విష ప్రచారం చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు నమ్మే స్థితిలో లేరని వారు తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా పార్టీ పరిస్థితి సాంబయ్య మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన తరువాత ధన బలంతో వరంగల్లు ప్రజలను సమీకరించి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం తప్ప కెసిఆర్ 10 సంవత్సరాల పనులు ప్రజలకు ఏమి చేశారో చెప్పలేకపోయారని విమర్శించారు. కెసిఆర్ 10 సంవత్సరాల పాలనలో ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదు, విద్యార్థులకు కాస్మోటిక్ మిస్ ఛార్జీలు ఎందుకు పెంచలేదు, ఎస్సీ వర్గీకరణ ఎందుకు చేయలేదు ,కుల గణాంకన ఎందుకు చేపట్టలేదు ప్రజలకు వివరించి ఉంటే కొంతైనా ఆయనపై సానుభూతి వస్తుండదన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు ఉచిత కరెంటు ఇచ్చినందుకు రైతు రుణమాఫీ చేసినందుకు కుల గణన చేపట్టినందుక ఎందుకు కేసీఆర్ బాధపడుతున్నారు ఈ రాష్ట్ర ప్రజలకు వివరించవలసిన బాధ్యత ఆయనపై ఉందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ బేకరీ అనిత మధుసూదన్ రెడ్డి పార్టీ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## చిత్తశుద్ధి సేవలతోనే విద్య అభివృద్ధి - ప్రభుత్వ విద్యతోనే సమానత్వం

### - విశ్రాంత జీవితాన్ని సామాజిక సేవలకు వినియోగిస్తా - ఎల్ఎఫ్ఎల్హెచ్ఎం వడ్డెమాన్ బాల పీరు



**పాలమూరు మేజర్ న్యూస్:** అంటరానితనం,సామాజిక రుగ్మతలు, అగ్రవర్ణ ఆధిపత్యం రాజ్యమేలుతున్న సమాజంలో మార్పు రావాలంటే ఏకైక ఆయుధం చదువుమాత్రమే. అందులో విద్యను బోధించేఉపాధ్యాయ రంగం అత్యంత కీలకమైనది. చిత్తశుద్ధితో సేవలందించినప్పుడే విద్యా రంగం అభివృద్ధి చెందుతుందని మహబూబ్నగర్ రూరల్ మండలం రామచంద్రాపురం ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ వడ్డేమాన్ బాల పీరు అన్నారు. 35 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తి అనుభవాలను మంగళవారం సూర్య దినపత్రిక విలేకరితో పంచుకున్నారు. పుట్టిన ఊరు ప్రస్తుత వనపర్తి జిల్లా కొప్పునూరు గ్రామం లో అంటరానితనం రాజ్యమేలుతుండేది. అగ్రవర్ణాలు మాత్రమే చదువుకోవాలనే నాటి రోజుల్లో అమ్మ వడ్డేమాన్ బాలమ్మ,నాన్న చిన్న ఉశన్న ప్రోత్సాహంతో ఐదో తరగతి చదివానని తెలిపారు. ఆ తర్వాత మహబూబ్నగర్ పట్టణంలోని ప్రభుత్వ వసతి గృహంలో ఉంటూ గాంధీ రోడ్డు పాఠశాల, ప్రభుత్వ బాలుర కళాశాల చదవనంతరం మెదక్ జిల్లా ఎస్టీ మేరీస్ లో టిటిసి పూర్తి చేసి ఆ తర్వాత ఇన్సర్వీస్లో బీఈడీ పూర్తి చేశానని తెలిపారు. 1991 ఎస్జిటి ఉపాధ్యాయ ఉద్యోగంలో మొదటి సారి నవ పేట పనిచేశానన్నారు. దయా పంతులపల్లి, వీర శెట్టిపల్లి, మహబూబ్నగర్ పట్టణంలోని బోడబండ తండా పాఠశాలలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం గా పదోన్నతి పొంది కోస్గిలో, మహబూబ్నగర్ రామచంద్ర పాఠశాలలో సుదీర్ఘకాలం పనిచేసినట్లు తెలిపారు. అమ్మ బాలమ్మ చిన్నప్పుడు చెప్పిన కథలు, పాటల, గ్రామంలో అంటరానితనం ప్రభావంతో సామాజిక సమస్యలపై పనిచేయడం అలవాటు అయ్యిందాన్నారు. చదువు ఆవశ్యకతను గుర్తించి ఆటపాటలతో పిల్లలను తల్లిదండ్రులను చైతన్యం చేసి ఐదు మంది విద్యార్థులున్న పాఠశాలలో 60 మంది విద్యార్థులను పాఠశాలకు రప్పించానని గుర్తు చేశారు. 1990లో అంబేద్కర్ కల్చరల్ ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శిగా, నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపులో చురుకైన పాత్ర పోషించినట్లు తెలిపారు. పివి రావు ప్రోత్సాహంతో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షునిగా ఐదేళ్లపాటు పనిచేసి కులాంతర వివాహాలు చేశానని, ఎమ్మార్పీఎస్,దండోరా సంఘం ద్వారా ఎల్లూరు, పలకల్లులో అంటరానితనం నిర్మూలన కోసం వారం రోజులు పాటు పనిచేశామన్నారు. జాషువా సాహిత్య వేదిక, దళిత రచయిత మేధావుల ఐక్యవేదిక ల ద్వారా జ గాయకులు గద్దర్, గోరేటి వెంకన్న తో ప్రజా గర్జనలు జరిపి దళితులను చైతన్యం చేశారు. బహుజన టీచర్స్ అసోసియేషన్, బహుజన టీచర్స్ ఫెడరేషన్, గౌరవ అధ్యక్షులుగా పనిచేసి ఉపాధ్యాయ ప్రమోషన్లలో రిజర్వేషన్ అమలు కోసం ఆందోళన చేసి 54 మంది దళితులు, 30 మంది గిరిజనులు, 200 మంది స్కూల్ అసిస్టెంట్ లకు న్యాయం చేశామన్నారు. ప్రైవేటు పాఠశాలలను పూర్తిగా రద్దు చేసి ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసినప్పుడే అందరికీ చదువు సమానత్వం సాధించబడుతుందని తెలిపారు. జాతీయ విద్యా విధానం పేరుతో అశాస్త్రీయ భావాలు విద్యలో చేర్చడం వల్ల విద్య నిర్వీర్యం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పూలే అంబేద్కర్ లక్ష్యసాధనలో మహబూబ్నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన బుద్ధ టెంపుల్ అభివృద్ధి చేస్తానని, విశ్రాంత జీవితమంతా సామాజిక కార్యక్రమాలకు వినియోగిస్తానని పేర్కొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అర్హులైన పేదలను గుర్తించాలి.
## ఎంపీడీవో మధుసూదన్ గౌడ్.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అర్హులైన పేదలను గుర్తించాలని నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట ఎంపీడీవో మధుసూదన్ గౌడ్ అన్నారు. మంగళవారం అచ్చంపేట మండలం లోని బుడ్డతాండ గ్రామంలో లబ్ధిదారుల గుర్తింపుకు అధికారులు ఇంటింటికి తిరిగి గుర్తించారు. గ్రామంలో 12 మంది లబ్ధిదారులను గుర్తించాల్సిన ఉండగా, 10 మంది ఇంటి నిర్మాణానికి ముందుకు వచ్చినట్లు ఎంపీడీవో వివరించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తులు చేసుకున్న వారికి సంబంధించిన వారి వివరాలను పరిశీలించారు. ఇందిరమ్మ గృహాలు మంజూరైన లబ్ధిదారుల ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణ పనులపై లబ్ధిదారుల తో చర్చించారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముడావత్ శ్రీనివాస్ నాయక్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**వంగూరు మేజర్ న్యూస్ :** అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తన క్యాంప్ ఆఫీసులో మంగళవారం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని 23 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను సంబంధిత అధికారులతో పాటు మండల నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు.ప్రభుత్వం అందించే కల్యాణ లక్ష్మి డబ్బులను లబ్ధిదారులందరూ సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్ మండల తహసీల్దార్ మురళీమోహన్ మండల నాయకులు శంకర్ యాదవ్ పరశురాములు కడారి వెంకటయ్య యాదవ్ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం...



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల 2010 ,.11 విద్య సంవత్సర ఎస్ ఎస్ సి విద్యార్థులు మంగళవారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు. అందరూ ఒక వేదికపై కలుసుకొని తాము చదువుకున్న పాఠశాల విషయాలను. ఒకరికొకరు చెప్పుకొని మురిసిపోయారు. పదవ తరగతి అనంతరం 15 ఏళ్ల తర్వాత కలుసుకున్న. ఆ బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు వారి వారి. వృత్తులను వేదికపై ఒకరికొకరు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హాజరైన అప్పటి ఉపాధ్యాయులను శాలువాలతో విద్యార్థులు సన్మా నించారు.. ఈ కార్యక్రమాలలో ఉపాధ్యాయులు నరేందర్. చంద్రశేఖర్ . జ్యోతి పుష్పలత లక్ష్మి ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## భాగ్యనగరం వేదికగా భరత నాట్య నృత్య ప్రదర్శన



**మక్తల్ మేజర్ న్యూస్ :** భాగ్యనగరంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం అయిన అష్టలక్ష్మి దేవాలయంలో శ్రీ కంచి కామకోటి పీఠము ఆధ్వర్యంలో 29వ ఇష్టిసహిత బ్రహ్మోత్సవాల్లో సందర్భంగా అద్భుత భరతనాట్య నృత్య ప్రదర్శన ఇచ్చి ప్రశంసా పత్రం, బహుమతులు అందుకున్నారు. అధ్య నృత్యాలయ అకాడమీ ఆధ్వర్యంలో పవిత్ర పుణ్యక్షేత్రంలో ఇతిహాసాలకు సంబంధించిన భరత నాట్యప్రదర్శన ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గురువు హారతి జ్యోషి, విద్యార్థినిలు తల్లితండ్రులు అష్టలక్ష్మి స్వరూపులుగా సాయి సప్తశ్రీ ,క్రితి,మనశ్విని,హాసిని,ధరణి,అనూహ్య ,ప్రణవి,మాళవిక, రంజిత్ రెడ్డి మానస, స్వాతి,అలేఖ్య,భాగ్య,స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు ఉండాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ దేవ సహాయం



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా అమలు చేయాలని ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు ఉండాలి, విస్తృతంగా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ దేవ సహాయం, అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సంబంధిత శాఖల అధికారులతో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యనికి సంబంధించిన పనుల పురోగతి పై అదనపు కలెక్టర్ దేవ సహాయం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ దేవ సహాయం మాట్లాడుతూ.... భూగర్భ జలాలు పెంపొందించడానికి, ఇంకుడు గుంతల నిర్మాణం అత్యంత ఆవశ్యకమైనదని, నీటి అవసరాలను తీర్చడమే కాకుండా భవిష్యత్ తరాలకు నీటిని అందించడానికి నీటి కొరతను నివారించడానికి ఉపయోగపడుతుందన్నారు. డిసెంబర్ 2025 నాటికి అన్ని గ్రామాలు ఓడిఎఫ్ ప్లస్ మోడల్ గ్రామాలుగా మార్చాలని అధికారులని ఆదేశించారు. గ్రామాలలోని ప్రభుత్వ కార్యాలయాలలో వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని, మురుగునీరు నిల్వ ఉండే చోటు గుర్తించి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామాల్లో శుభ్రత పాటించాలని పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం కొనసాగాలని తెలిపారు . గ్రామాలలో ఏర్పాటుచేసిన వ్యర్థ పదార్థాల నిర్వహణ సక్రమంగా జరిగేటట్లు చర్యలు చేపట్టాలని, గ్రామాల్లోని ప్రజలందరికీ సురక్షితమైన మంచినీటిని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఉండే డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, మురుగునీరు చేరే చివరి ప్రాంతంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని తద్వారా మంచి వాతావరణం పెంపొందించాలని తెలిపారు. జిల్లా నీటి , పారిశుద్ధ్య మిషన్ మరియు గ్రామీణ నీటి , పారిశుద్ధ్య కమిటీ ప్రతినెల సమావేశాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాలలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్లు పకడ్బందీగా నిర్వహించాలని తెలియజేశారు. గ్రామాలలో మురుగు నీటి వ్యవస్థ సక్రమంగా నిర్వహించి గ్రామాన్ని పరిశుభ్రవంతంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. నిధులకు ఎటువంటి కొరత లేదని అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి చిన్న ఓబులేసు, డిపిఓ రామ్మోహన్రావు, డిఇఓ రమేష్ కుమార్, డిఎవో చంద్రశేఖర్, డి డబ్ల్యు ఓ రాజేశ్వరి, డి టి డబ్ల్యూ ఓ ఫిరంగి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 65 మంది మహిళలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు

### - రక్తదాతల నుండి 15 యూనిట్ల రక్తం సేకరణ - ఆర్యవైశ్య ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆకుతోట మధుమోహన్



**నాగర్కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** ఆర్యవైశ్య ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ పుల్లారెడ్డి ఆసుపత్రిలో మంగళవారం నాడు నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని నాగర్ కర్నూల్ డిఎస్పి బి. శ్రీనివాసులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయటవలన వారిరక్తం మరొకరికి ప్రాణం పోస్తుందని,అత్యవసర సమయంలో రక్తం అందజేయడం మహా పుణ్యకార్యం అని అన్నారు.రక్తదాన శిబిరంలో 15 మందినుండి 15 యూనిట్ల రక్తాన్ని సేకరించి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి అందజేశారు. సామాజిక సేవా తత్పరత కలిగి ఉండి ప్రజా ఆరోగ్యం కాపాడుటలో స్వచ్ఛంద సంస్థలు,ఉద్యోగస్తులు, ఇతరులు సహకరించాలని ఆయన సూచించారు. మహిళలకు నిర్వహించే ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని డాక్టర్ ఎం.పుల్లారెడ్డి ప్రారంభించారు.ప్రతి ఒక్కరి ఆరోగ్యం కాపాడుటలో, వ్యక్తిగతంగా తరచుగా వైద్యులు సూచనలు సలహాలు పొందాలని, వారు సూచించిన పరీక్షలు చేసుకోవడం ఎంతైనా అవసరం అని అన్నారు. 65 మంది మహిళలకు ప్రత్యేకంగా స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ హరిప్రియ ప్రత్యేక వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గోవర్ధన్,జిల్లా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుతోట సాయిబాబు, ఆర్యవైశ్య ఉద్యోగుల సంఘ అధ్యక్షులు మధుమోహన్ కార్యదర్శి కండె సాయి శంకర్,సభ్యులు శ్రీధర్ రాఘవేంద్ర స్వామి రాజేష్ కోట్ర బాలాజీ మిడిదొడ్డి రాజేష్ డాక్టర్ హరిప్రియ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పని గంటల పెంపుదలను, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను తిప్పికొట్టండి.

### - టీయుసిఐ (ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా) మే డే పిలుపు - 139వ మేడే పోస్టర్ల ఆవిష్కరణ




**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో సంజీవరాయ గుడి దగ్గర రుచి టి యూ సి ఐ ఆధ్వర్యంలో మే డే పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా %ఖజ×% జిల్లా కార్యదర్శి బి.నరసింహ, %జూ×(మీ%) మాస్ లైన్ పార్టీ నాయకులు పెద్దింటి రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం ఏడు కోట్ల మందికి మాత్రమే ఉద్యోగ, సాంఘిక భద్రత, తగిన వేతనాలు అందుతున్నాయన్నారు. మిగతా 40 కోట్ల శ్రమజీవులకు సరిపడా వేతనాలు, జీవనభద్రత లేదన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా ఆమోదించి, అమలు చేయాలని చూడడం వల్ల కార్మికులు కట్టు బానిసలుగా మారబోతున్నారని ఆరోపించారు. మేడే స్ఫూర్తితో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కోసం, ఉద్యోగ, సామాజిక భద్రత కోసం పోరాడాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను నిలుపుదల చేయాలని, పనిగంటల పెంపుదలను వ్యతిరేకిస్తూ మండలంలో 139వ మేడే కార్యక్రమాలను విస్తృతంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ మండల నాయకులు తాయప్ప, %ఱూ% జిల్లా సహాయ కార్యదర్శి మధు, కార్మికులు మహాదేవ్, ఎల్లప్ప , అనిల్, నరసింహులు, తరుణ్, %ూణూఖ% నాయకులు భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొలెరో వాహనం బీభత్సం ఇద్దరు నర్సింగ్ కాలేజీ విద్యార్థుల మృతి

### - ఆసుపత్రికి చేరుకున్న జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ,గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి,ఎస్పీ శ్రీనివాస రావు







**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని కొత్త హౌసింగ్ బోర్డు వద్ద మంగళవారం బొలెరో వాహనం విద్యార్థులపై దూసుకెళ్లిన ఈ దుర్ఘటనలో నర్సింగ్ కాలేజీకి చెందిన ఇద్దరు విద్యార్థినులు ౹ నారాయణపేట జిల్లాకు చెందిన మహేశ్వరి (20), వనపర్తి జిల్లాకు చెందిన మనీషా శ్రీ (20)౹ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో ప్రణతి (20) భువనగిరి,చరణ్ భూపాల్ (14) సంగారెడ్డి,నితిన్ గోపాల్ (10), మంగళ్ (32), వెంకటేష్ (45) గద్వాల%-%వారు గాయపడ్డారు. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తక్షణమే స్పందించి,గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. మృతుల పార్థీవ దేహాలను సందర్శించి,చికిత్స పొందుతున్న గాయపడిన విద్యార్థులను,ఇతర బాధితులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యా అధికారులను ఆదేశించారు.ఈ ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారి దామోదర్ రాజనర్సింహ తో ఫోన్ ద్వారా సంప్రదించి పరిస్థితిని వివరించారు.ఈ ఘటనపై కలెక్టర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు,ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపి,నిర్లక్ష్యం చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

## నృత్యకారులకు ఘన సన్మానం



**పాలమూరు మేజర్‌న్యూస్:** 'సుద్దాల' సుద్దాల హనుమంతు సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో మహబూబ్నగర్ పట్టణంలోని పలువురు నృత్యకారులకు ఘనంగా సన్మానం చేశారు. మంగళవారం అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సుశృత ప్రజా వైద్యశాలలో ఆ సంస్థ ప్రతినిధులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, వి కురుమూర్తి, ప్రమోద్ కుమార్, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మ డాన్స్ మాస్టర్ లకు శుభాకాంక్షలు తెలిపి శాలువాలు పుష్పగుచ్చాలతో సన్మానించారు. సరలహరి కల్చరల్ అకాడమీ చంద్రశేఖర్, గాండ్ల సంఘం కోలాటం నృత్యకారిణి స్వాతి ,ధూమ్ డాన్స్ అకాడమీ అజీమ్, మౌనిక నాట్య అకాడమీ మౌనిక, సైడ్ డాన్స్ తిరుపతి రాజు, సామాజిక కళా రంగ నృత్యకారిణి విజయ, సాయి కమల కూచిపూడి అకాడమీ సాయి కమల సన్మానం పొందిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో సుద్దాల హనుమంతు సంస్కృతిక వేదిక ప్రతినిధులు రాములు, భరత్ పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ ప్రక్రియ. ఎంపీడీవో వెంకట్రాములు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకట్రాములు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని గుండూరు గ్రామపంచాయతీలో 40 ఇండ్లను వెరిఫికేషన్ చేయడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు, ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మండల పర్యవేక్షకులు విజయ భాస్కర్, సీనియర్ సహాయకులు ఫిరోజ్ ఖాన్, జూనియర్ సహాయకులు ఏ, రాఘవేందర్, గ్రామపంచాయతీ కార్యదర్శి వీరస్వామి తదితరులు ఉన్నారు.

## పదోన్నతితో విధులపట్ల మరింత బాధ్యతా పెరుగుతుంది. జిల్లా యస్ పి యోగేష్ గౌతమ్ ఐపియస్



**మక్తల్ మేజర్ న్యూస్ :** పదోన్నతి విధుల పట్ల ఉత్సాహాన్ని పెంచడం తో పాటు మరింత బాధ్యతను పెంచుతుందని జిల్లా యస్ పి యోగేష్ గౌతమ్ ఐ పి యస్ అన్నారు. మక్తల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న 1984 బ్యాచ్ కి చెందిన ఏ యస్ ఐ,యం.డి ఖాజా మసియొద్దీన్ యస్ ఐ గాపదోన్నతి పొంది మంగళవారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయం లో యస్ పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.యస్ పి, అదనపు యస్ పి యండీ. రియాజ్ లు నూతనంగా పదోన్నతి పొందిన ఏయస్ఐ కి, యస్ ఐ రెండు స్టార్స్ తొడిగి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యస్ పి మాట్లాడుతూ పదోన్నతి విధుల పట్ల మరింత బాధ్యతను పెంచుతోందని భవిష్యత్ లోనూ ప్రజలకు మెరుగైన ఉత్తమ పోలీసు సేవలను అందించాలని తెలిపారు. యస్ఐ గా పదోన్నతి పొందిన మాసియిద్దీన్ హైదరాబాద్ సిఐడి విభాగానికి బదిలీ అయ్యారు.

## ఒకే దేశం ఒకే ఎన్నిక భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒకే దేశం ఒకే ఎన్నిక వర్క్ షాప్ మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క మీటింగ్లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సంజీవ్ గౌడ్ మరియు గోపాల్ రావు మండల కో కన్వీనర్ వెంకటరామ గౌడ్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అనంతరెడ్డి పాల్గొనడం జరిగింది. ముఖ్యఅతిథిగా రవీంద్రనాథ్ పాల్గొని ఒకే దేశంలో ఒకేసారి ఎన్నికల నిర్వహించడం ద్వారా ఎన్నికలకు అయ్యే ఖర్చు తగ్గి దేశం అభివృద్ధి పథంలో కొనసాగడానికి అవకాశం ఉంటుందని ,రాష్ట్రాల మధ్య వ్యత్యాసం తగ్గుతుంది అని తెలియజేయడం జరిగింది.

## ప్రయాణికులకు ఆహ్లాదాన్నిస్తున్న చెట్లు



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని అమరవాయి గ్రామం నుంచి బిజ్వారం వరకు మెయిన్ రోడ్డు ఉంది. గతంలో ఉపాధి హామీ పథకం కింద ఈ రహదారికి ఇరువైపులా అధికారులు మొక్కలు నాటారు. ప్రస్తుతం ఆ మొక్కలు పెద్దగా పెరిగి చెట్లు గా మారాయి. రహదారికి ఇరువైపులా నాటిన చెట్లు ప్రస్తుతం ఈ రహదారి గుండా ప్రయాణం చేసే వారికి చల్లని నీడనిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందజేస్తున్నాయి. రెండు వైపులా చెట్లు ఉండడంతో పగటిపూట రహదారిపై వెళ్లే వాహనాదారులు చల్లని చెట్ల నీడలో సేద తీరుతూ ప్రయాణం సాగిస్తున్నారు. చూసేవారికి బసవన్న చెట్టు కూడా గుబురుగా అందంగా కనపడుతుంది.

## ఆర్టీసీ బస్టాండ్ లో చలివేంద్రం ప్రారంభం



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు హిందీ పండిత్ సామాజిక వేత్త జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయకర్త శ్రీ లయాన్ కందుకూరి అశోక్ కుమార్ చలివేంద్రంను ప్రారంభించారు.పట్టణానికి చెందిన సాయి వాటర్.ప్లాంట్ ప్రోపరే టార్ కీర్తి శేషులు డాక్టర్ సి. లక్ష్మీనారాయణ సాయిరాం వారసుడైన సి రాకేష్ సౌజన్యంతో ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ... వేసవి కాలంలో చలివేంద్రాల ఆవశ్యకత ఎంతైనా ఉందని.పట్టణా కేంద్రానికి సామాన్య ప్రజలు వారి అవసరాల నిమిత్తం వస్తుంటారు వారికి గుక్కెడు నీళ్లు ఇచ్చి దాహార్తిని తీరిస్తే వారు ఎంతో సంతోష పడతారని సాటి మనిషికి కావలసింది ఇంతకు బాగ్యము మరొకటి లేదన్నారు. ఈకార్యక్రమంలో ఆర్టీసీ డిపార్ట్మెంట్ కి చెందిన పిఐటు ఆఫీసర్ వాహిద్ అహ్మద్ ఖాన్,కంట్రోలర్ ప్రభాకర్, రంగయ్య,రవి, పరశురాముడు, గోపాల్, నర్సింలు,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు.



**మద్దూరు: మేజర్ న్యూస్ :** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని అల్లీపూర్ గ్రామంలో మంగళవారము, కాంగ్రెస్ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించారు ఆర్ గోవర్ధన్ రెడ్డి 45000/,, గొల్ల గోపాల్ 100000/- కే శ్రీనివాస్ %ం/శీ% కొండప్ప 23000/రూపాయలు గోకుల్ నగర్ మంగలి నర్సిములు 50000, గొర్లని బావి వివిధ గ్రామాల లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫౌండ్ మొత్తం 450000 రూ చెక్కులను అందించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆర్ ,చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్ రాం రెడ్డి, టీ శ్రీనివాస్ రెడ్డి,జనార్దన్ కృష్ణ, రాజ్ వారికీ అందచేశారు.

## పీయు కొనసాగుతున్న నిరవధిక సమ్మె

**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** మంగళ వారం పాలమూరు యూనివర్సిటీలో తెలంగాణ రాష్ట్రంలోని 12 యూనివర్సిటీ లలో పని చేస్తున్న 1200 మంది ఒప్పంద అధ్యాపకులను వెంటనే క్రమబద్దీకరించాలని ఒప్పంద అధ్యాపకులు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా యూనివర్శిటీ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని, ఎన్నో ఏళ్లుగా యూనివర్సిటీలను నమ్ముకొని పనిచేస్తున్నామని, అంతర్జాతీయ సెమినార్లు అంతర్జాతీయ కాన్ఫరెన్సుకు కన్వీనర్ గా చేసిన అనుభవాలు ఉన్నాయని, బోధన,పరిశోధన రంగంలో విశేష అనుభవం ఉందని, ఒప్పంద అధ్యాపకులను పర్మినెంట్ చేసి వారి కుటుంబాలలో వెలుగులు నింపాలని కోరారు.కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి డాక్టర్ సుదర్శన్ రెడ్డి డాక్టర్ సురేష్ డాక్టర్ ప్రదీప్ డాక్టర్ జ్ఞానేశ్వర్ డాక్టర్ కిషోర్ కుమార్ డాక్టర్ గౌస్, డాక్టర్ సోమేశ్ డాక్టర్ శ్రీనివాసులు డాక్టర్ విజయభాస్కర్ డాక్టర్ గురుస్వామి, స్వాతి సుస్మిత సుజాత అయేషా మాధురి తదితరులు పాల్గొన్నారు.

## చికాగో కార్మిక అమరుల స్ఫూర్తితో హక్కులకై పోరాటం: రమేశ్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్:** అమెరికా చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం పోరాటంలో అమరులైన కార్మికుల స్ఫూర్తితో కేంద్రం హరించివేస్తున్న కార్మికుల హక్కుల కోసం పోరాటం కొనసాగించాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం కటికనేని గోపాల్ రావు భవన్ వనపర్తి సిపిఐ కార్యాలయంలో జె చంద్రయ్య అధ్యక్షతన నియోజకవర్గ ముఖ్య నేతలతో మేడే సన్నాహ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మే 1వ తేదీన ప్రతి గ్రామం పట్టణం కార్మిక వాడ, సిపిఐ శాఖలో ఉన్న ప్రతి గ్రామంలో ఎర్రజెండాలను ఎగరవేయాలి అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను హక్కులను హరించి వేస్తున్న దుర్మార్గాన్ని ప్రజలకు వివరించాలన్నారు. దశాబ్దాలుగా పోరాడి కార్మికులు ఎనిమిది గంటల పని దినం సాధించుకోగా, పారిశ్రామికవేత్తలకు కార్మికుల శ్రమను దోచి పెట్టేందుకు 12 గంటల పని దినం చేశారన్నారు. కార్మికులు సమ్మె హక్కు, సంఘంపెట్టుకునే హక్కు లేకుండా చేశారన్నారు. గత ఏడాది ఉపాధి హామీ కూలీలకు 8 కోట్ల పని దినాలు కల్పించగా ఏడాది ఆరున్నర కోట్లకు తగ్గించారన్నారు. ఉపాధి కూలీలకు రూ. 26 వేల కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందన్నారు. ఉపాధి కూలీల రోజు కూలి రూ. 307 నుంచి 700 లకు పెంచాలన్నారు. కార్మికులకుసమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కార్మికులు కర్షకులు అన్ని వర్గాల ప్రజల హక్కుల సాధన కోసం సిపిఐ, ఏఐటీయూసీ అనుబంధ సంఘాలను బలోపేతం చేసుకొని పోరాడాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జె చంద్రయ్య, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, వివిధ మండల నాయకులు ఎర్ర కుర్మయ్య,శాంతమూర్తి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామ నివాసి కాంగ్రెస్ పార్టీకి చెందిన మల్లెపాకుల పెద్ద మైసయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల లక్ష్మారెడ్డి మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం పేద కుటుంబం కావడంతో మృతుని భార్య ఎంకమ్మకు ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ కృష్ణారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున ఎల్లవేళలా అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి సంతోష్ రెడ్డి కర్ణాకర్ రెడ్డి అనిల్ చందు జావీద్ తిరుపతి విష్ణు సైదులు కృష్ణ బాల్ రామ్ రాకేష్ మల్లెపాకల వెంకటయ్య ప్రసాద్ యాదగిరి సైదులు దొడ్డి విష్ణు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల దగ్గర రైతులకు ఇబ్బందులు కలాగకుండా చూడాలి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలకేంద్రంలోని ఆయా మండలాలలో వరి కొనుగోలు కేంద్రాల దగ్గర అకాల వర్షాల కారణంగా సకాలంలో రైతులకు ఇబ్బంది కలగకుండా గన్ని బ్యాగ్స్ ను అందించి మరియు ట్రాన్స్ పోర్ట్ సౌకర్యాన్ని వేగవంతం చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అదేవిదంగా మదనాపురం మండలంలోని గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అసలైన అర్హులందరికీ లబ్ధిచేకూరేలా పారదర్శకంగా ఎంపిక చేయాలని వనపర్తి జిల్లాకలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన మదనాపురం మండల బి ఆర్ ఎస్ నాయకులు ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి కృష్ణయ్య యాదవ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిట్లి యాదగిరి, మండల యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, దుప్పల్లి మాజీ సర్పంచ్ శివశంకర్, మాసన్న, గడ్డమీది రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులుధర్నా.





**గోపాలపేట మేజర్ న్యూస్ :** వరి ధాన్యాన్నికేంద్రాల వద్ద ప్రభుత్వ వెంటనే కొనుగోలు చేయాలని మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలోని ఆర్ అండ్ బి రోడ్డు పైన రైతులు మంగళవారం నాడు ధర్నా నిర్వహించారు కొనుగోలు చేసిన దాన్ని బస్తాల్లో తూకం చేసి లారీలు రాక కొనుగోలు కేంద్రాల వద్ద బస్తాలు అలాగే ఉండిపోయాయని దీంతో వర్షాలకు ఈదురుగాల్లకు దాన్యం తడిసి రైతులు నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం స్పందించి వెంటనే లారీలు రప్పించి ధాన్యాన్ని మార్కెట్ కి తరలించాలని వారు రోడ్డుపై ధర్నా చేయడంతో వాహనాలు నిలిచిపోయాయి దీంతో ఎస్ఐ నరేష్ కుమార్ తాసిల్దార్ తిలక్ రెడ్డి వచ్చి రైతులకు నచ్చజెప్పి పై అధికారులతో మాట్లాడి లారీలు తెప్పిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

## సమయానికి తెరవని ఎంఇఓ కార్యాలయం



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి మండల కేంద్రంలో ఉన్న ఎంఈఓ కార్యాలయం సమయానికి తెరవడం లేదని పలువురు పేర్కొంటున్నారు. మంగళవారం ఉదయం 11 గంటల 30 నిమిషాలు అయిన కార్యాలయానికి తాళం ఉండడం శోచనీయం. ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ ఎప్పుడు చూసినా అందుబాటులో ఉండడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు, విధుల పేరుతో తన సొంత పనులు చక్కబెట్టుకునేందుకు వెళుతున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి, జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు కల్వకుర్తి ఎంఈఓ కార్యాలయం పై ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయంపై సూర్యప్రతినిధి ఎంఈఓ ను చరవాణిలో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

# ఇంటర్ ఫలితాల్లో మరొకసారి జాగృతి విద్యార్థుల విజయ దుందుభి

**- పేదవిద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను. సృజనాత్మకతను గుర్తించి బావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే జాగృతి లక్ష్యం**

**- ప్రిన్సిపల్ అంబటి వినోద్**




**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఇంటర్ ఫలితాల్లో వనపర్తి జిల్లా కేంద్రంలోని జాగృతి జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి విజయ దుందుభి మోగించారు. 2025 విద్యా సంవత్సరం ఇంటర్మీయట్ పబ్లిక్ పరీక్షల యందు మొదటి, రెండవ సంవత్సరం ఫలితాల్లో వనపర్తి జాగృతి కళాశాల విద్యార్థులు మరోసారి ప్రభంజనం సృష్టించారని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అంబటి వినోద్ కుమార్ మంగళవారం అన్నరు. జాగృతి కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి,ఉమ్మడి జిల్లా స్థాయి టాప్ మార్కులతో మరొకసారి ప్రభంజనం సృష్టించారని ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపీసీ లో ఎమ్.చరిత 1000 మార్కులకు గాను 995సాధించగా కే.భవ్య 992,బి.శ్వేత 989, డి.భవ్య శ్రీ 989, కే.మేఘన,988,జి.శ్వేత 988, వై.నర్మద 988 ఆర్. ప్రవళిక 988 సాధించారరి. అలాగే సెకండియర్ బైపీసీ లో ఏ జ్ఞానేశ్వరి 1000మార్కులకు గాను 988 సాధించగా.ఎమ్.లిఖితాంజలి 981సాధించింది. సీఈసి లో బి. సురేష్ 957, యూ.సుమంత్ 951 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకులతో విజయఢంకా మోగించారని వినోద్ కుమార్ తెలిపారు. ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ లో 470 మార్కులకు గాను పి. లావణ్య 468 సాధించగా..కే. అపూర్వ 467, ఎన్. వేణుప్రసాద్ 467, సిహెచ్. అర్జున్ 466, టీ.పరుషరాముడు 464, బాలసిద్దార్థ 464, లాల్ సింగ్ 464, త్యాగరాజు 463, నాగచైతన్య 463, వెంకట్ రాముడు 462, ఇంద్ర 462, శ్రీజ 462, నారీస్ సాహితి 461, రాంతేజ 461 రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించి ప్రభంజనంసృష్టించారు.బైపిసిలో అర్చన 440 మార్కులకు గాను 433, నస్రీస్ భాను 432, అనుశ్న 432, వైష్ణవి 432 మార్కులను సాధించి మరొకసారి వనపర్తి జిల్లాలో సత్తాను చాటారు.అదేవిధంగా ఎంఈసి 487 సిఈసిలో ఎమ్. శ్రీలత 465, అశోక్ 461 మార్కులతో ఉమ్మడి జిల్లా టాపర్లు గా నిలిచారు అని తెలియజేయు టకు ఎంతో సంతోషిస్తు న్నాము అని ఆయన అన్నారు.రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ అంబటి.వినోద్ కుమార్ యజమాన్య సభ్యులు భాస్కర్,శ్యామ్ కుమార్, సత్యనారాయణ బొకె, శాలువలతో సత్కరించి మెమెంటోలనుఅంధించారు. మంచి ఫలితాలతో స్టేట్ ర్యాంకులను, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఫస్ట్ ర్యాంకులను సాధిస్తూ ఉమ్మడి జిల్లాలో సంచలనాలు సృష్టిస్తున్న ఏకైక కళాశాల జాగృతి కళాశాల అని ఆనందాన్నివ్యక్తం చేశారు. కార్యక్రమంలో యజమాన్య సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల పరిధిలోని కాకర్ల పహాడ్‌లో మంగళవారం జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌రైతులప్రభుత్వమని,రైతుల సంక్షేమం కోసం పెద్దపీట వేసిందని, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తుందని ,రైతుల కోసమే భూభారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని,వరి మద్దతు ధరగ్రేట్ఏ రకంకు రూ. 2,320గా, సాధారణ రకంకు రూ. 2,300లు ప్రకటించింది. మండల అధ్యక్షులు రామచం ద్రయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం,మైసమ్మ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు శంకర్ నాయక్, పద్మమ్మ, దేపల్లి వెంకటేష్ గౌడ్,రమేష్ గౌడ్, నవాజ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఖాజామైనుద్దీన్, మైనుద్దీన్,రామాంజనేయులు,బక్క బాలయ్య, కాంగ్రెస్ పార్టీలో అధ్యక్షులు నీలకంఠ, కొల్లి నర్సింలు,శంకర్ నాయక్, నరేష్, ప్రభాకర్,ఆశన్న,ఏపీఎం జీవరత్నం, మహిళా సమైక్య సభ్యులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మిల్లర్ల దోపిడి అరికట్టాలని రైతుల ఆందోళన





**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తిలో మిల్లర్ల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో రైతులు ఆందోళనకు దిగారు. ప్రధాన రహదారిపై ధాన్యం పోసి నిప్పంటించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వడ్ల కొనుగోలులో రైస్ మిల్లర్లు 40 కిలోల బస్తాకు నాలుగున్నర కిలోల చొప్పున తరుగు తీస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారని రైతులు మండిపడ్డారు, ఆరుగాలం కష్టపడి పండించిన పంటను విక్రయించేందుకు రైస్ మిల్లులకు తీసుకెళ్తే తరుగు పేరుతో దోపిడీ చేస్తున్నారని పేర్కొన్నారు. మిల్లులను అధికారులు తనిఖీలు చేయకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతులను నట్టేట ఉంచుతున్నారన్నారు. మిల్లులలో గన్ని బ్యాగులు కూడా సరిగా లేవని రైతులు వాపోయారు, రైతులను దోపిడీ చేస్తున్న మిల్లర్లపై చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని కోరారు, రైతులు చేస్తున్న ఆందోళన వద్దకు ఎస్సై మాధవరెడ్డి చేరుకుని రైతులతో మాట్లాడి విరమింప చేశారు. అనంతరం రైతులు అక్కడి నుండి ఆర్డీవో కార్యాలయానికి చేరుకొని ఆర్డీవో శ్రీను నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు గోవర్ధన్ రెడ్డి, బండేల రామచంద్రారెడ్డి, అంజన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రామస్వామి తదితరులు శ్యాంసుందర్ రెడ్డి ఉన్నారు.

## విద్యుత్ సమస్యలపై కంట్రోల్ రూమ్ నెంబర్‌లను సంప్రదించండి

**- ఎస్.ఈ. వెంకటరమణ**



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** జిల్లాలో విద్యుత్ పరమైన సమస్యలు ఉంటే రైతులు, విద్యుత్ వినియోగదారులు స్థానిక కంట్రోల్ రూమ్ నెంబర్ 898544 7537కు ఫోన్‌చేసి తెలుపగలరని ఎస్.ఈ.టీ. వెంకటరమణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. లేదంటే మీ మీ పరిధిలోని ఏఈ లు ఫోన్ నెంబరులకు సమాచారం తెలిపి విద్యుత్ పరమైన సమస్యలు నివృత్తి చేసుకోగలరని స్థానిక ఎస్.ఈ. పత్రికా ప్రకకటనలో పేర్కొన్నారు. విద్యుత్ శాఖ ఏఈ లు , సిబ్బంది ఎళ్ళవేళ్ళలా అందుబాటులో ఉంటారని ఆయన చెప్పారు. జిల్లాలో మండలాల వారిగా నారాయణపేట ఏఈ మహేష్ గౌడ్ 7901643793, నారాయణపేట రూరల్ ఏఈ సాయినాథ్ రెడ్డి, 9440813468, మద్దూర్ ఏఈ నిరంజన్ దాస్ 9440813472, కొత్త పల్లి ఏఈ బాల్‌రాజు 8555984499, గుండుమాల్ ఏఈ బానోదయ్ 9700407436, కోస్గీ ఏఈ వెంకటేష్ 9440813471, ఊట్కూర్ ఏఈ శ్రీనివాస్ 9440813469, మక్తల్ ఏఈ రామకృష్ణ 9440813467, మాగనూర్, ఏఈగంగాధర్ 9440813448, ఏఈ కృష్ణ ధర్మ తేజ 7794058369, మరికల్ ఏఈ వెంకటనారాయణ 9440813466, ధన్వాడ ఏఈ ప్రధీప్ 9440507138, దామరగిద్ద ఏఈ అనిల్ కుమార్ 9440 813893, నర్వ ఏఈ రాజేంధర్ గౌడ్, 9440813447 జిల్లా లోని ఏఈ ల ఫోన్ నెంబర్ సంప్రదించాలని సూచించారు.





## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :** హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్

**గద్వాల జిల్లా :** గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్

**నారాయణపేట జిల్లా :** ఊట్కూర్

**వనపర్తి జిల్లా :** వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం

**నాగర్‌కర్నూల్ జిల్లా :** బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

**8008622757**